# మహిళలకు తడి- పొడి చెత్త పై అవగాహన ఉండాలి

**- సర్పంచ్ సి.పెంచలయ్య**



**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు:**ప్రచనార్థం–2మార్చి2025: ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ సి. పెంచలయ్య పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శి మునిశేఖర్ రెడ్డి తడి పొడి చెత్త పై మహిళలకు అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ బుట్టలను ఇంటింటా వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తడి– పొడి చెత్తను వేర్వేరుగా బుట్టలో వేసి ప్రతినిత్యం ఇంటింటికి చెత్త బండతో వస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు అందించాలని సూచించారు. పొడి చెత్తను రీసైక్లింగ్ చేసి మనకు ఉపయోగపడే వస్తువులను తయారు చేస్తారని, తడి చెత్త తో వర్మీ కంపోస్ట్ యూనిట్ ద్వారా సేంద్రియ ఎరువులను తయారు చేసుకోవచ్చునని మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోహన్ రెడ్డి, బాలసుబ్రమణ్యం, సాయి, బిజెపి నాయకులు బాల గురునాథం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 02:**చేగుంట పట్టణ కేంద్రంలో గల సాయి బాలాజీ ఫంక్షన్ హాల్లో జరిగిన జలల్ పూర్ శంకర్ కూతురు వివాహానికి కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చేగుంటతాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్,ఈ కార్యక్రమం లో దాసోజ్ కృష్ణ, మూర్తి,జనార్ధన్ గౌడ్,మ్యాకల నాగరాజు,తలారి లింగం, సోమ సత్యనారాయణ,బుజెందర్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.


# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం



**మన ప్రజా ప్రతినిధి ఆందోల్ నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 2:**గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ముస్లాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ గుప్తా, ఉపాధ్యక్షులు నాయకిని నర్సింలులు అన్నారు.అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్ లో 5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్ల ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అవేర్నిశలు కృషి చేస్తుందని, గ్రామాల సర్వతోముఖ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడని, రెండు లక్షల రుణమాఫీ, ఒకేసారి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర అభివృద్ధితో పాటు,అందోల్ నియోజ వర్గం లోని అన్ని మండలాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని, కొనియాడారు.తన రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం,ఇప్పటికే అమలు చేస్తుందని,ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి పథకాలు త్వరలో అమలుచేసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షులు టేక్మాల్ వెంకట్, నాయకులు చక్రపాణి ,రాజు మైనుద్దీన్, పుండరీకం, రాజ్ కుమార్,, దుర్గయ్య, కిష్టయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**మన ప్రజా ప్రతినిధి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య**



**మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట భూంపల్లి:** అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని మన ప్రజా ప్రతినిధి క్యాలెండర్ ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారదిలా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజల మన్ననాలను పొందుతున్న మన ప్రజా ప్రతినిధి దినపత్రిక అని తెలిపినారు ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను వెలుకితీస్తుందన్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీఆర్ఎస్ నాయకులు నరేష్,ప్రభాకర చారి, ప్రజా ప్రతి నిధి అక్బర్ పేట భూమ్ పల్లి రిపోర్టర్ మల్లేశం.

# పుల్లూర్ గ్రామం లో నూతనంగా ఏర్పాటు అయిన రెడ్డి యువజన సంఘం



**మనప్రజాప్రతినిధి//సిద్ధిపేట రూరల్:** సిద్ధిపేట రూరల్ మండల పరిది లోని పుల్లూరు గ్రామంలో శ్రీ మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో నూతనంగా రెడ్డి యువజన సంఘం ఏర్పాటు చేయడం జరిగింది.వీరు మాట్లాడుతూ ఏ పనికైనా ముందుండి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో రెడ్డి యువజన సంఘం సభ్యులు . చిటుకుల ప్రసాద్ రెడ్డి, కూరెల్లి అశోక్ రెడ్డి,చిటుకుల అనిల్ రెడ్డి, ఐరేణి సురేష్ రెడ్డి, ఇర్రి వెంకట్ రెడ్డి, ఇర్రి మల్లారెడ్డి, పెండ్యాల తిరుపతిరెడ్డి, గడ్డం బాలకిషోర్, ఇర్రి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ బాలాజీ నగర్ లో 29వ జ్ఞానమాల



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 29 వ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఫరూక్ హాజరై అంబేద్కర్ మహనీయులకు పూలమాలలు వేయడం జరిగింది ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి బిక్షపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 29 మైనార్టీల సంస్కృతిక విద్యా హక్కును కాపాడుకోవడానికి సంబంధించినది,ఈ ఆర్టికల్ ద్వారా బాషా మతపురమైన మైనార్టీలకు వివక్షణ లేకుండా వారి సంస్కృతి భాష లిపిని పరిరక్షించుకునే హక్కును కల్పిస్తుంది అని తెలియజేస్తూ, ముఖ్య అతిథులకు శాలువులతో సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు, ప్రగతిశీల మహిళా సంఘం పెరిక సునీత, షేక్ షావలి, రషీద్, బి .ఎస్.పి నాయకులు, బిర్రు యాకస్వామి, కళాకారులు గడ్డం గిరి, డోలక్ యాదగిరి, కొన్నె వేణు,గాదె రమేష్, రామగిరి విజయ్ శంకర్, రెడ్డన్న బాబు, వికలాంగుల హక్కుల సంఘం నాయకులు,లాయర్లు, ప్రసాద్,బాబు, పాల్గొని భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు

**బిజె కాంట్రాక్టర్ మేకల అయ్యప్ప**
**పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి గారి సతీమణి**
**కల్పనా రెడ్డి బిఆర్ఎస్ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి**





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :**మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బృందావన్ కాలనీ మాజీ మేయర్ మేకల కావ్య నివాసంలో అంగరంగ వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు బిజె కాంట్రాక్టర్ మేకల అయ్యప్ప లక్ష్మి మేకల భార్గవరావ్ మేకల జగపతి వారి కుటుంబ సమేతంగా వేద పండితుల మంత్రోత్సవం నడుమ ఒగ్గు కథ కళాకారుల చే ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా హాజరై న మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గారి సతీమణి కల్పనా రెడ్డి మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి వారి సతీమణి శాలిని నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి స్వామివారి కల్యాణంలో పాల్గొని స్వామివారిని మనసారా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండలు ముదిరాజ్,మాజీ కార్పొరేటర్లు,మాజీ కోఆప్షన్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు, భక్తులు కాలనీ వాసులు బంధుమిత్రులు పాల్గొన్నారు..

# దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు

**మానకొండూరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్**



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 02 మార్చ్ :**ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ,పలు ప్రైవేటు ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ మాట్లాడుతూ దుద్దిళ్ళ శ్రీపాదరావు మారుమూల ప్రాంతమైనటువంటి మంథని నియోజకవర్గంలోని ధన్వాడ గ్రామ సర్పంచ్‌గా రాజకీయ జీవితాన్ని ప్రారంభించారని అన్నారు.1983లో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొంది మూడు పర్యాయాలు మంథని నియోజకవర్గం నుంచి శాసన సభ్యులుగా ఎన్నికైనాడు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి స్పీకర్ గా పని చేసిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు. దుద్దిళ్ళ శ్రీపాదరావు తనయుడు దుద్దిల్ల శ్రీధర్ బాబు శాసనసభ్యుడిగా ఎన్నికై వివిధ పదవులు నిర్వర్తించి ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఐటీ, పరిశ్రమల శాఖ,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల వెంకన్న,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాలపోచయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు రమేష్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు జమాల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మచ్చ రాజేశం, అల్లెపు రజనీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి రాజు, ఒగ్గు రంజిత్, కుంటాల శేఖర్ యాస నిఖిల్, హరీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్టేట్ బెస్ట్ టీచర్ కు బండి సంజయ్ కుమార్ సన్మానం




**మనప్రజాప్రతినిది/రాజన్నసిరిసిల్ల తేది:02, మార్చ్ :**రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పాకాల శంకర్ గౌడ్ (కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల– సిరిసిల్ల లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు) గారిని ఈరోజు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారు కరీంనగర్ లో అభినందించి, సన్మానించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ గారు మాట్లాడుతూ శంకర్ గౌడ్ గత 27 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేస్తున్నారని, విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందించడానికి వినూత్న ఆవిష్కరణలకై నిరంతరం పాటుపడుతున్నారని అన్నారు. విద్యార్థులు సహ పాఠ్యాంశాల్లో కూడా ముందుండేలా ప్రోత్సహిస్తున్నారని ప్రశంసించారు.అలాగే సామాజిక అంశాలపై వివిధ తెలుగు దినపత్రికల్లో ఆర్టికల్స్ రాస్తూ సమాజాన్ని చైతన్య పరుస్తున్నారని,విద్యార్థులతో కలిసి తను తయారుచేసిన అనేక సైన్స్ ప్రాజెక్టులు మరియు ఎగ్జిబిట్స్ రాష్ట్ర,జాతీయ స్థాయిలో అవార్డులు సాధించడం అభినందనీయమని అన్నారు.శంకర్ గౌడ్ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికారిక ప్రతినిధి సంగప్ప,నాయకులు సంపత్,అనిల్ కుమార్,శ్రీహరి,వేధ్ లు పాల్గొన్నారు.

# శివయ్య చల్లని చూపుతో ప్రజలందరూ బాగుండాలి

**శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షణ ఉభయదారులు అవ్వడం మా పూర్వజన్మ సుకృతం - మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి.**
**శివయ్య చల్లని చూపుతో ప్రజలందరూ బాగుండాలి.**








**మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి:**గిరి ప్రదక్షిణ ఉభయదారులు బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి దంపతుల మరియు వారి కుటుంబ సభ్యులు ముందుగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలోని వాహన మండపం నుండి స్వామి అమ్మవార్లతో బయలుదేరి నాలుగు మాడ వీధిల మీదుగా గిరిప్రదక్షిణకు వెళ్లారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,కూనాటి రమణయ్య యాదవ్,పగడాల రాజు, ఉత్తరాజి శరవణ కుమార్, గరికపాటి చంద్ర,కంఠ ఉదయ్ కుమార్, మున్నా రాయల్, జైశ్యామ్ రాయల్, శ్రీవారి సురేష్, ముని రెడ్డి ,పంతులు, చెంచయ్య నాయుడు, చిందేపల్లి మధు, పటాన్ ఫరీద్, ఆర్కార్డ్ ముత్తు,మధు రెడ్డి, మణికుమార్, మళ్లీ మొదలియార్, యుగంధర్ రెడ్డి, అప్పని సుధాకర్, డాక్టర్ శంకర్, అట్ల రమేష్,ఆర్కార్డ్ హేమంత్,ఆర్కార్డ్ కార్తీక్,జి వి కె రెడ్డి, మహేష్, మని,చింతా రాజేంద్ర, నారాయణ, శ్రీరాములు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన తోటకూర వజ్రేష్ యాదవ్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :**మేడ్చల్ నియోజకవర్గం లోని పోచారం మున్సిపాలిటీ కాచివాన్ సింగారం ఆల్ప క్రికెట్ గ్రౌండ్ లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్ర నాయక్ గారి ఆహ్వానం మేరకు క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనడం జరిగింది,ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**మనప్రజాప్రతినిధి//అక్బరు పేట భూంపల్లి:**వడ్ల నరసింహ చారి–వెంకటలక్ష్మి గారి కనిష్ఠ పుత్రిక ప్రియాంక–అనిల్ చారి లా వివాహానికి హాజరై ఆశీర్వదించారు అక్బరు పేట భూంపల్లి మండల కేంద్రం లోని శ్రీ రామలింగేశ్వర గార్డెన్స్ లో వివాహం జరుపుకుంటునటువంటి గుర్రాల శ్రీహరి–మంజుల గార్ల ద్వితీయ పుత్రిక పూజ–స్వామి ముదిరాజ్ ల వివాహానికి హాజరై వదువరులను ఆశీర్వదించారు వెంకటయ్య గారితో పాటు జన్నారెడ్డి,జీడిపల్లి రవి,వడ్ల బాలచరి,గుర్రాల రవి,యాదగిరి,మహేష్,మధు,పలువురు ఉన్నారు.

